# నారాయణ సూక్తము

## నారాయణ

శ్రీ సీతారామ సేవా సదన్
తమ్మచెరువు కట్ట, మంథని – **505184**
జిల్లా: పెద్దపల్లి, తెలంగాణ.
Ph: 8096024731

# నారాయణ సూక్తము

## తెలుగు చేత: నారాయణ

శ్రీ సీతారామ సేవా సదన్
తమ్మచెరువు కట్ట, మంథని – **505184**
జిల్లా: పెద్దపల్లి, తెలంగాణ. **Ph: 8096024731**

# నారాయణ సూక్తము

## తెలుగు చేత: నారాయణ

మొదటి ముద్రణ: నవంబర్, **2024**

అమూల్యము

డి.టి.పి: కొల్లారపు సాయికృష్ణ



ప్రచురణ:

శ్రీ సీతారామ సేవా సదన్

తమ్మచెరువు కట్ట, మంథని – **505184.**

జిలా: పెద్దపల్లి, తెలంగాణ. **Ph: 8096024731**

ముద్రణ:

సత్యనారాయణ ప్రింటర్స్, **H.NO: 4-6-143/144,**

తిలక్ రోడ్, కరీంనగర్ – **505001.** తెలంగాణ.

ఓం

# నారాయణ సూక్తము

# మహా నారాయణ ఉపనిషత్తు

**తైత్తిరీయారణ్యకం, ప్రపాఠకః – 10 అనువాకః – 13**

**(10.13.1 10.13.2)**

ఓం సహ నావవతు! సహ నౌ భునక్తు

సహ వీర్యం కరవావహై ।

తేజస్వినావధీతమస్తు ।

మా విద్విషావహై ।

ఓం! శాంతిః శాంతిః శాంతిః ॥

ఓం! కలిసి మనల యతడు కాపాడుగాక ।

కలిసి మనల యతడు పోషంచుగాక ।

కలిసి బలముతో పనిచేసెదముగాక ।

కలిసి తేజముతో నేర్చెదముగాక ।

కలిసి యుండెదముగాక ద్వేషంబు లేక ।

ఓం! శాంతిః శాంతిః శాంతిః ॥

1) సహస్ర శీర్షం దేవం విశ్వాక్షం విశ్వశంభువం ।
విశ్వం నారాయణం దేవం అక్షరం పరమం పదం ॥

1. వేయి తలల వాడు దేవుండు
విశ్వమంత కన్నులున్న వాడు
విశ్వమునకు సుఖము నిచ్చువాడు ।
విశ్వము నారాయణుండు దేవుండు అక్షరుండు
విశ్వమును మించి పరమ పదమైన వాడు ॥

2) విశ్వతః పరమాన్నిత్యం
విశ్వం నారాయణం హరిం ।
విశ్వమేవేదం పురుషః
తద్విశ్వముపజీవతి ॥

3) పతిం విశ్వస్యాత్మేశ్వరం
శాశ్వతం శివమచ్యుతమ్ ।
నారాయణం మహాజ్ఞేయం
విశ్వాత్మానం పరాయణం ॥

4) నారాయణ పరో జ్యోతిః
ఆత్మా నారాయణః పరః ।
నారాయణ పరం బ్రహ్మ
తత్త్వం నారాయణః పరః ।
నారాయణ పరో ధ్యాతా
ధ్యానం నారాయణః పరః ॥

5) యచ్చ కించిత్ జగత్ సర్వం
దృశ్యతే శ్రూయతేఽపి వా ।
అంతర్బహిశ్చ తత్సర్వం
వ్యాప్య నారాయణః స్థితః ॥

6) అనంతమవ్యయం కవిం
సముద్రేంతం విశ్వశంభువమ్ ।
పద్మ కోశ ప్రతీకాశం
హృదయం చాప్యధోముఖమ్ ॥

2. విశ్వమును మించినవాడు నిత్యమైనవాడు
విశ్వము నారాయణుండు మరియు హరియు
విశ్వమే ఇది పురుషుండు కూడ
ఆ విశ్వమునకు తానె ఆశ్రయమైనవాడు ॥

3. విశ్వపతి మరియు ఆత్మేశ్వరుండు
శాశ్వతము పదము అచ్యుతమ్ము ।
నారాయణుండు గొప్ప, తెలియదగువాడు
విశ్వాత్మ ధ్యానించ తగినవాడు ॥

4. నారాయణ పరా జ్యోతి
ఆత్మ పరమ నారాయణుండు ।
నారాయణ పరమ బ్రహ్మ
తత్త్వము పరా నారాయణుండు ॥
నారాయణ పరా ధ్యాత
ధ్యానము పరా నారాయణుండు ॥

5. యే కొంచెము జగము సర్వము
కనిపించబడును వినబడును గూడ
వాని లోపల బయట అంతయును
వ్యాపించి నారాయణ వుండును ॥

6. అనంతము అవ్యయము కవియు
సంసార సముద్రాంతమున విశ్వమునకు
సుఖము కలిగించును నారాయణుండు
తామర మొగ్గ వలె ప్రతిబింబించు
హృదయము క్రింది వైపు వేలాడుచుండు ॥

7) అధో నిష్ట్యా వితస్త్యాంతే
నాభ్యాముపరి తిష్ఠతి I
జ్వాలామాలాకులం భాతి
విశ్వస్యాయతనం మహత్ II

8) సంతతం శిలాభిస్తు లంబత్యా
కోశసన్నిభం తస్యాంతే
సుషిరం సూక్ష్మం
తస్మిన్ సర్వం ప్రతిష్ఠితం II

9) తస్య మధ్యే మహానగ్నిః
విశ్వార్చిః విశ్వతో ముఖః I
సోఽగ్రభుగ్విభజన్
తిష్ఠన్నాహారమజరః కవిః II

10) తిర్యగూర్ధ్వమధశ్శాయీ
రశ్మయస్తస్య సంతతా I
సంతాపయతి స్వం దేహమ్
ఆపాదతలమస్తకః II

11) తస్య మధ్యే వహ్నిశిఖా
అణీయోర్ధ్వా వ్యవస్థితాః
నీలతోయదమధ్యస్థా
విద్యుల్లేఖేవ భాస్వరా II

7. క్రింది ముఖమై గొంతు ముడి క్రింద
నాభికి పైన తిష్ఠించి యుండు
దాని యందు విశ్వమునకు నాధారమైన
మహత్తు జ్వాల మాలలతో వెలుగుచుండు II

8. అది నాడులచే అంతట వ్యాప్తమై వుండు
ఆ హృదయ కోశము నందు
సూక్ష్మమైన సుషుమ్నా నాడి వుండు
దాని యందున (జగత్తు) సర్వము ప్రతిష్ఠితము.

9. ఆ నాడి మధ్య గొప్ప అగ్ని కలదు
అది అన్నియూ జ్వాలలతో వెలుగుచుండు
అదియే మన ఆహారమును మొదలు తినును
అది అజరము కవి అన్ని తెలియును II

10. అడ్డము పైకి క్రిందికి వెళ్ళు
దాని కిరణములు వ్యాపించి యుండు
స్వదేహమును అవి వేడి చేయును
ఆపాద తల మస్తకము యంత II
(అందులో ఒక నాడి బ్రహ్మ రంధ్రము వరకు వెళ్ళును)

11. దాని మధ్యలో వహ్నిశిఖ
సూక్ష్మమైనది వ్యవస్థితము
నీలి మబ్బు మధ్యన మెరుపు తీగవలె
వెలుగు చున్నది, వున్నది II

12) నీవారశూకవత్తన్వీ
పీతా భాస్వత్యణూపమా
తస్య శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః
స బ్రహ్మ స శివః స హరిః స ఇంద్రః
సోఽక్షరః పరమః స్వరాట్ II

12. నెవ్వరి ముల్లు వలె చాల సూక్ష్మమై
పసుపు రంగుతో వెలుగుచుండు
దాని శిఖ మధ్యలో పరమాత్మ
నారాయణుండు సమాహితము
అదియె బ్రహ్మము, శివుడు, ఇంద్రుడు
అక్షరుడు, పరమ స్వరాట్టు II

13) ఋతం సత్యం పరం బ్రహ్మ పురుషం కృష్ణ పింగలం I
ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపాయ వై నమో నమః II

13. ఋతము సత్యము పరమబ్రహ్మ
పురుషుండు నలుపు ఎరుపుగా నుండు
పైకి శక్తి లేపు విరూపాక్షుండు
విశ్వరూపునకు నమస్సులివియె II

14) ఓం! నారాయణాయ విద్మహే
వాసుదేవాయ ధీమహి I
తన్నో విష్ణుః ప్రచోదయాత్
ఓం శాంతిః శాంతిః శాంతిః II

14. ఓం! నారాయణుని తెలిసెదము గాక
వాసుదేవుని ధ్యానించెదము గాక
అంత విష్ణువు మమ్ము ప్రేరణ చేయు గాక
ఓం శాంతిః శాంతిః శాంతిః II